Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణవీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

స్పాట్ ఎడిషన్

epaper.telanganaveena.com హైదరాబాద్ మంగళవారం 02.07.2024

# నేడు ఢిల్లీకి సీఎం రేవంత్..

## కేబినెట్ విస్తరణ పై క్లారిటీ వచ్చే ఛాన్స్

తెలంగాణవీణ, హైదరాబాద్

* నేడు ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
* కేబినెట్ విస్తరణ పై క్లారిటీ వచ్చే ఛాన్స్
* ఉదయం 10 గంటల తర్వాత ఢిల్లీ పర్యటన పై క్లారిటీ



అధిష్టానం పిలుపు మేరకు నేడు ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పయనం కానున్నట్లు సమచారం. ఇవాళ సాయంత్రానికి కేబినెట్ విస్తరణ పై క్లారిటీ వచ్చే ఛాన్స్ ఉంటుందని తెలుస్తుంది. అధిష్టానం పిలుపు కోసం సీఎం, డిప్యూటీ వెయిటింగ్ లో వున్నట్లు తెలుస్తుంది. అధిష్టానం నుండి పిలుపు వస్తే ఇవాళ ఢిల్లీకి సీఎం రేవంత్.. డిప్యూటీ సీఎం భట్టి వెళ్లనున్నారు. తర్వాత సీఎం..డిప్యూటీ ల ఢిల్లీ పర్యటన పై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.ఈ నెల 4 న కేబినెట్ విస్తరణ ఉండే అవకాశం ఉంటుందని టాక్. ఆషాడం వస్తుండటంతో 4వ తేదీ లోపు కేబినెట్ విస్తరణ ఉంటుందని అంచనా. మార్పులు చేర్పులపై పార్టీలో చర్చ జరగనుంది. ఇప్పటికే ఢిల్లీలో సీనియర్ నేత ఉత్తమ్ ఉన్నారు. అంతేకాకుండా.. పీసీసీ చీఫ్ పైనా క్లారిటీ వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పీసీసీ ఆశావహులు అంతా ఢిల్లీలోనే మకాం వేశారు. కాగా.. ఇవాళ ఉదయం కమాండ్ కంట్రోల్ కి సీఎం రేవంత్ రెడ్డి వెళ్లనున్నారు. అన్ని శాఖల సెక్రెటరీలతో సీఎం సమీక్ష నిర్వహించనున్నారు. శాఖల పనితీరు.. ప్రభుత్వ లక్ష్యాలు లాంటి అంశాలపై సీఎం సమీక్షించనున్నారు.

# మళ్లీ మూతపడిన నెల్లిమర్ల జూట్‌మిల్




తెలంగాణవీణ, ఏపీ బ్యూరో

విజయనగరం జిల్లాలోని నెల్లిమర్ల జూట్‌మిల్ మరోసారి మూతపడింది. జూట్ కొరతను కారణంగా చూపి కర్మా గారాన్ని లాకౌట్ చేస్తున్నట్టు యాజమాన్య ప్రకటించింది. గడచిన వారం రోజులగా ఉద్యోగులకు ఎలాంటి పని చెప్పకుండా ఖాళీగా ఉంచింది యాజమాన్యం... ఇలాగా గతంలో తరచూ మిల్లును లాకౌట్ చేస్తుండటంతో కార్మికులు ఆందోళన గురయ్యారు. ఇప్పుడు లాకౌట్ ప్రకటించడంతో మిల్లులో పనిలేక, వేరేపనికి వెళ్లలేక కార్మిక కుటుంబాలు యాతన పడుతున్నారు. అయితే, జూట్‌మిల్లులో సుమారు 200 మంది రెగ్యులర్, మరో 1,800 మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారు. ముడి సరుకు కొరత పేరిట యాజమాన్యం మిలును అక్రమంగా మూసివేయడంపై కార్మిక కుటుంబాల ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.. కొన్నేళ్లుగా ఈఎస్ఐ, పీఎఫ్ బకాయిలు చెల్లించడంలోయాజమాన్యం నిర్లక్ష్యం వల్ల కార్మికులకు ఎలాంటి సదుపాయాలు అందటం లేదంటున్నారు.. 2016 నుంచి గ్రాట్యుటీ బకాయిలు కూడా ఉండిపోయాయని.. ఇప్పుడు ఏకంగా లాకౌట్ చేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. అయితే, వెంటనే ఈ వ్యవహారంలో.. ప్రభుత్వం జోక్యం చేసుకొని జూట్ మిల్‌ను తెరిపించాలని.. తమకు ఉపాధి కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు ఉద్యోగులు, కార్మికులు..

# దైవ ప్రార్థన ఫలితం..

## మరణ శిక్ష కాస్తా యావజ్జీవం




తెలంగాణవీణ,జాతీయం

ఆరేళ్ల బాలికపై అత్యాచారం చేసి, హత్య చేసిన నేరస్థుడికి ఒరిస్సా హైకోర్టు శిక్ష తగ్గించింది.. ఇప్పటికే జైలులో ఉన్న సదరు నిందితుడు ప్రతిరోజూ దైవ ప్రార్థన చేస్తున్నాడనే కారణంతో మరణ శిక్షను యావజ్జీవ ఖైదుకు మార్చింది. ఈమేరకు ఒరిస్సా హైకోర్టు తీర్పు వెలువరించింది. ఈ కేసు వివరాలు.. ఒడిశాకు చెందిన ఎస్ కే ఆసిఫ్ అలీ ఓ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆపై చిన్నారిని దారుణంగా చంపేశాడు. ఆసిఫ్ అలీని పోలీసులు అరెస్టు చేసి జగత్ సింగ్ పూర్ లోని పోక్సో కోర్టులో హాజరుపరిచారు. కేసు విచారించిన పోక్సో కోర్టు.. దీనిని అత్యంత అమానుషమైన నేరంగా పరిగణిస్తూ ఆసిఫ్ అలీకి మరణ శిక్ష విధించింది.దీనిపై నిందితుడు ఒరిస్సా హైకోర్టును ఆశ్రయించాడు. సుదీర్ఘంగా విచారించిన హైకోర్టు ధర్మాసనం.. ఈ కేసులో దోషిగా తేలిన ఆసిఫ్ అలీ జైలులో రోజూ దైవ ప్రార్థన చేస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, దేవుడి ముందు అలీ లొంగిపోయాడని వ్యాఖ్యానించింది. తాను చేసిన నేరాన్ని దేవుడి ముందు అంగీకరించేందుకు సిద్ధంగా ఉన్నాడని పేర్కొంది. దీంతో ఆసిఫ్ అలీకి విధించిన మరణ శిక్షను యావజ్జీవ ఖైదుగా మారుస్తున్నట్లు తీర్పు వెలువరించింది. దీంతో పాటు బాధిత బాలిక కుటుంబానికి పోక్సో కోర్టు ప్రకటించిన రూ. 1.50 లక్షల పరిహారాన్ని రూ.10 లక్షలకు పెంచింది. ఈ మొత్తం ఆసిఫ్ అలీ కుటుంబం చెల్లించాలని ఆదేశించింది.

# కాళేశ్వరం అంటే ఒక్క బరాజ్ కాదని తెలియని మీ అజ్ఞానం

* గోదావరి జలాల సాధన పోరాటాలకు సమాధానం కాళేశ్వరం అన్న కేటీఆర్
* రాజకీయ కుళ్లు కుతంత్రాలను. దిష్టి చూపులను తట్టుకోగలమని వెల్లడి
* 'మీ ఏడుపే మా ఎదుగుదల' అంటూ ట్వీట్

## జగన్ నివాసం వెనుక అడ్డంకుల తొలగింపు

* జగన్ నివాసం సమీపంలోకి రాకుండా బారికేడ్లు
* టైర్ కిల్లర్లు, హైడ్రాలిక్ బుల్లెట్ల ఏర్పాటు
* క్రేన్ల సాయంతో అన్నింటినీ తొలగించిన అధికారులుతొలగించిన అధికారులు

## తప్పుడు ఆరోపణలు చేసిన భార్యపై.. హైకోర్టు సంచలన తీర్పు..

భర్తను వేధించడమే లక్ష్యంగా తప్పుడు ఆరోపణలతో కేసు పెట్టిన భార్యకు కర్ణాటక హైకోర్టు బిగ్ షాక్.

2021 డిసెంబరు 3న విడాకుల కోసం బెంగళూరులోని కుటుంబ న్యాయస్థానంలో దరఖాస్తు. భార్యపై కేసు పెట్టేందుకు భర్తకు అనుమతి ఇచ్చిన హై కోర్ట్.

## మెట్రో ప్రయాణికులకు గుడ్ న్యూస్.. త్వరలో ఓపెన్ లూప్ టికెటింగ్



తెలంగాణవీణ, హైదరాబాద్

హైదరాబాద్ మెట్రోలో అడ్వాన్స్‌డ్ టికెటింగ్ విధానాన్ని అమలు చేయనున్నారు ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో రైల్ కంపెనీ. విదేశాల్లో మాదిరిగానే ఇక్కడ కూడా ఓపెన్ లూప్ టికెటింగ్ సిస్టమ్ (ఓటీఎస్) ను ప్రవేశపెట్టబోతోంది. ఈ విధానంలో మెట్రో రైలు ఎక్కే ముందు టికెట్ కొనాల్సిన పనిలేదు. దిగిన తర్వాత ప్రయాణించిన దూరాన్ని బట్టి ఛార్జీలు వసూలు చేస్తారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్త పాలసీని ప్రవేశపెట్టాలని మెట్రో రైల్ యోచిస్తోంది. అందుబాటులో ఉంటే ప్రయాణికులకు మరింత సౌకర్యంగా ఉంటుంది. ఇటీవల ప్రజా రవాణా టిక్కెట్లు మరియు చెల్లింపు పద్ధతుల్లో గణనీయమైన మార్పులు వచ్చాయి. హైదరాబాద్ మెట్రోలో కౌంటర్లలో సిబ్బంది విక్రయించే టిక్కెట్ల నుంచి.. టికెట్ వెండింగ్ మెషీన్ల ద్వారా టిక్కెట్లు పొందడం, స్మార్ట్ కార్డులు, మొబైల్‌ల నుంచి వాట్సాప్‌లో టిక్కెట్లు పొందడం.. ఆటోమేటిక్ ఫేర్ కలెక్షన్ సిస్టమ్‌ల ద్వారా అనుమతించడం వంటివి ఇప్పటివరకు చూశాం.





తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
సినిమా


తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
క్రీడలు

# సినిమా / క్రీడలు